



RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ ఆదివారం 21-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 190 పేజీలు : 4 వెల : రూ 2-00


## పాఠశాల పనివేళల్లో మార్పులు

**ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్**

హైదరాబాద్,జూలై 20: తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని

చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు.

# 25న తెలంగాణ బడ్జెట్..

**ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష**

హైదరాబాద్ : ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ ఆదేశించారు.రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బడ్జెట్‌ను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు



సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. నెల 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. సభ ప్రారంభమైన వెంటనే ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగం చేయనున్నారు. ఇక మండలి సమావేశాలు 24వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి అసెంబ్లీ సెక్రటరీ ప్రకటన విడుదల చేశారు.

# ఐఏఎస్, ఐపిఎస్‌లు మనవారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: నిరుద్యోగ సమ్యలు పరిష్కారమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన రాష్ట్ర అభ్యర్థులతో సిఎం ముఖాముఖి సమావేశమయ్యారు. సివిల్స్ మెయిన్స్‌కు ఎంపికైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి ద్వారా ఆర్థిక సాయం కోసం కొత్త పథకాన్ని ప్రభుత్వం తీసుకోచ్చిందన్నారు. ప్రభుత్వంపై అభ్యర్థులకు నమ్మకం కలగాలనే త్వరగా నోటిఫికేషన్లు ఇస్తున్నామని, ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నామని, జూన్ 2న నోటిపికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ తయారు చేస్తున్నామని రేవంత్ వివరించారు.సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరపున సాయం చేస్తున్నామని, మెయిన్స్‌కు ఎంపికైనా అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలన్నారు. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలని, ఐఎఎస్, ఐపిఎస్‌లు మనవారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుందని, పరీక్షలు మాటిమాటికి వాయిదా వేయడం మంచిది కాదని ఆయన సూచించారు. నిరుద్యోగుల బాధలు తమకు తెలుసునని, అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకొని గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామన్నారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో తెలంగాణ నుంచి 41 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్ఎలు, సింగరేణి సిఎండి బలరామ్, తదితరలు హాజరయ్యారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి మేడిగడ్డనే సాక్ష్యం : కేటీఆర్

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి మేడిగడ్డ బ్యారేజీనే సాక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడిన అనంతరం మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఉన్న ప్రస్తుత పరిస్థితిపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు.మేడిగడ్డ కొట్టుకు పోయిందని.. కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగ పాలైందని చెప్పి చిల్లర మాటలు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ సిగ్గుతో తల దించుకోక తప్పదు. మేము మొదటి నుండి ఒక్కటే చెప్పినం.. అక్కడ జరిగింది చిన్న విషయమే పెద్దది కాదని చెప్పాము. ఈ రోజు ప్రాణహిత, గోదావరి నుంచి వరద నీరు వచ్చిన కూడా తట్టుకొని



మేడిగడ్డ నిలబడటమే కాళేశ్వరం ప్రాజెక్ట్ యొక్క గొప్పతనానికి సాక్ష్యమని చెప్పక తప్పదు. మేడిగడ్డను త్వరలో సందర్శిస్తాం.. విజువల్స్ తీసుకు వచ్చి ప్రజలకు వివరంగా చెప్తామని కేటీఆర్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ ఎక్స్ అఫీషియల్ హ్యాండిల్‌లో 'కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు.. నిండు కుండలా మేడిగడ్డ బ్యారేజీ' అంటూ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద వీడియోను పోస్టు చేసిన సంగతి తెలిసిందే. 'మేడిగడ్డ బ్యారేజీ మొత్తం కుంగిపోయింది. కాళేశ్వరం కొట్టుకుపోయింది అని కాంగ్రెస్ పార్టీ, వందల కొద్దీ యూట్యూబ్ చానెళ్లు నెలల పాటు దుష్ప్రచారం చేసినా.. వాళ్ల కుళ్లు, కుతంత్రాలను కడిగేస్తూ లక్షల క్యూసెకుల వరద నీరు నేడు మేడిగడ్డ వద్ద ప్రవహిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేని సన్నాసులు ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార. కేసీఆర్‌పై, కాళేశ్వరం మీద బురదజల్లే ప్రయత్నం ఎవరు చేసినా చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయం. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ నిన్న పోస్టు చేశారు.

## ఈ నెల 25న తెలంగాణ మంత్రి మండలి సమావేశం..

హైదరాబాద్ : ఈ నెల 25న తెలంగాణ మంత్రిమండలి సమావేశం కానున్నది. అసెంబ్లీ కమిటీ హాలులో ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యతన సమావేశం జరుగనున్నది. భేటీలో బడ్జెట్‌కు మంత్రిమండలి ఆమోదముద్ర వేయనున్నారు. ఈ నెల 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఇక బడ్జెట్ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఆయాశాఖల ఉన్నతాధి కారులతో భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో సభ్యులు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు సంబంధించిన త్వరితగతిన సమాచారంతో సమాధానాలు పంపాలని ఆదేశించారు.బడ్జెట్ సమావేశాల్లో సమన్వయం లేకు ండా చూసేందుకు సీనియర్ అధికా



రులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. ఆ తర్వాత రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరుగుతుందని.. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బడ్జెట్‌ను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ నెల 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. అనంతరం ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగం చేయనున్నారు.


# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

**అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ**

**భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు**

**సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు**

హైదరాబాద్,జూలై 20 : ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న



మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ - 99592 26147, జేబీఎస్ - 99592 26143, ఎంజీబీఎస్ - 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు.ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు..

**ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ**



హైదరాబాద్ : చిలికా సరస్సు సమీపంలో ఒడిశా తీరంలోని అల్పపీడనం కొనసాగుతుందని.. పూరికి 40 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. వాయువ్య దిశగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా కదులుతూ 12గంటల్లో క్రమంగా బలహీనపడి అల్పపీడనం గా మారే అవకాశం ఉందని పేర్కొం ది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబాబాద్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

దాంతో ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల జోగులాంబ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ములుగు జిల్లాలో వెంకటపురంలో అత్యధికంగా పది సెంటీమీటర్లకుపైగా వర్షాపాతం నమోదైంది.

# దేశ ఆర్థిక అభివృద్ధిలో గనుల పాత్ర ముఖ్యమైనది

**కేంద్ర మంత్రికిషన్ రెడ్డి**



హైదరాబాద్ ,జూలై 20 (న్యూస్ పల్స్) బేగంపేటలోని వివంతా హోటల్ లో జరిగిన మినరల్ ఎక్స్ప్లోరేషన్ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్ రోడ్ షో లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గనుల కు సంబంధించి ఇది చాలా ముఖ్యమైన సమయం సందర్భం. ప్రభుత్వ-ప్రైవేటు రంగ భాగస్వామ్యంలో గనుల తవ్వకం లో నూతన ఆవిష్కరణలతో పాటు మైనింగ్ సంబంధిత వర్గాల సంక్షేమం విషయంలో మా ప్రభుత్వం నూతన ఆవిష్కరణలతో వైవిధ్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వారి చొరవ తో భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు. స్వయం సమృద్ధి ని పెంచడమే మా ప్రభుత్వం లక్ష్యం. పారదర్శకతతో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల సంక్షేమం, క్లీన్ ఎనర్జీని పెంపొందించడం మా ఉద్దేశం. భారత దేశాన్ని ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ ను రూపొందించడం, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. ఈ సాధనలో మైనింగ్ సెక్టార్ ముఖ్యమైన పాత్ర పోషించునుంది మైనింగ్ సెక్టార్ భాగస్వామ్యం తప్పనిసరని అన్నారు.బలమైన మైనింగ్, మినరల్స్ సెక్టార్ లేకుండా స్వయం సమృద్ధి సాధ్యం కాదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈ రెండూ మన ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలు. మన దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాంతో పాటే మినరల్స్ కు డిమాండ్ పెరుగుతున్నది. అందుకే ఆధునిక టెక్నాలజీతో ఖనిజ సంపదను అన్వేషించాల్సిన సమయం ఇది. దీని కోసం ఊఎ ద్వారా ఎక్స్‌టెన్సివ్ జియోలాజికల్ డేటా ను రూపొందించాం. ఎక్స్ ప్లోరేషన్ ను పెంచడానికి నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ ను కూడా ఏర్పాటు చేశాం. మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కోసం ప్రైవేట్ కంపెనీలను కూడా నోటిఫై చేశాము. ఊఎ ద్వారా నేషనల్ జియో సైన్స్ డేటా డిపాజిటరీపై బేస్ లైన్ జియో సైన్ డేటాను అందుబాటులోకి తెచ్చాం. భవిష్యత్తులో సీస్మిక్ రిఫ్లెక్షన్స్, ఎలెక్ట్రో మాగ్నెటిక్ ఫీల్డ్ ప్రయోగం ద్వారా ఇంకా అడ్వాన్స్ డేటా అందుబాటులోకి తెస్తాం.మినరల్ ఎక్స్ ప్లోరేషన్ లో ఊఎ కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ రోజు హ్యాకథాన్ పై ఇన్నోవేటివ్ మినరల్ హంట్ టెక్నిక్ ను ప్రారంభించుకోవడం కోసం మనం ఇక్కడ సమావేశమయ్యామని అన్నారు.2015కు ముందు మైనింగ్ సెక్టార్లో అనేక సవాళ్లు ఉండేవి. బ్లాక్స్ కేటాయింపు పై అనేక కోర్టు కేసులు నడిచేవి. రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన భాగస్వామ్యం లభించేది కాదు. తగిన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల గ్రాంట్, రెన్యువల్స్ ఆగిపోయేవని అన్నారు.గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో 2015లో ఓఓఆఖీ చట్టంలో పలు సవరణలు తెచ్చిన తర్వాతే మైనింగ్ సెక్టార్లో సంస్కరణలు మొదలయ్యాయి.

# సంపాదకీయం

ఆదివారం 21-07-2024

## మూడోతరం నేతలు.....

తమిళనాడులో దివంగత నేత ఎం కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన అనంతరం వారసుడు ఎవరు అన్నదీ పెద్ద ఎత్తున చర్చ నడిచింది. చర్చ అనడం కన్నా అదో పెద్ద వివాదం అని చెప్పొచ్చు..! అప్పటికే డీఎంకే యువజన విభాగం అధ్యక్షుడిగా ఉన్న స్టాలిన్, తన వారసుడు అంటూ కరుణానిధి స్వయంగా ప్రకటించారు. పెద్ద కుమారుడైన అలగిరి కరుణానిధి వారసత్వం కోసం తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే వారసుడిగా తన అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వ్యూహాత్మకంగా 2009 లోక్‌సభ ఎన్నికల అనంతరం డిప్యూటీ సీఎంగా స్టాలిన్‌ను ఎంపిక చేశారు.కరుణానిధి ఆరోగ్యం కూడా పూర్తిగా సహకరించకపోవడం అటు పార్టీ ఇటు ప్రభుత్వం రెండు విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటాడన్న వ్యూహంతో ఆ రోజు కరుణానిధి ఆ నిర్ణయం తీసుకున్నారు. కరుణానిధి మరణానంతరం స్టాలిన్‌కు పార్టీ పగ్గాలు చేజిక్కించుకునేందుకు సీఎం అయ్యేందుకు ఆ రోజు కరుణానిధి నిర్ణయం ఎంతగానో దోహదపడింది. ప్రస్తుతం స్టాలిన్ కూడా అదే ఆలోచనతో తన కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌కు వారసత్వం అందాలన్న వ్యూహంతో ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే ఉదయనిధికి మంత్రివర్గంలో చోటు కల్పించిన స్టాలిన్, ఏకంగా డిప్యూటీ సీఎం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఉదయనిధి స్టాలిన్ రాష్ట్ర యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం సీఎంగా ఉన్న స్టాలిన్ ఆరోగ్యపరంగా కూడా చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించాలంటే మంత్రిగా కంటే ఉపముఖ్యమంత్రిగా ఉండడం మంచిదన్న ఆలోచనతో స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోందిఅలాగే 2026 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా డీఎంకేకు ప్రతిష్టాత్మకం రానున్నాయి. తమిళనాడులో డీఎంకే ఏఐడీఎంకే ప్రధాన పార్టీలుగా ఉండగా వచ్చే ఎన్నికల్లో ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన పార్టీ కూడా బరిలో ఉండబోతోంది. దాంతో పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే స్టాలిన్ తోపాటు తన అనుకున్న ముఖ్యమైన వారు పార్టీ బాధ్యతలను షేర్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. 2009లో లోక్‌సభ ఎన్నికలు పూర్తైన వెంటనే అప్పట్లో ఎమ్‌కే స్టాలిన్ డిప్యూటీ సీఎం అయ్యారు. ఆ తరవాత సీఎం అయ్యారు. ఇదే సెంటిమెంట్‌ని ఫాలో అవుతూ ఇప్పుడు ఉదయనిధి స్టాలిన్‌ని డిప్యూటీ సీఎం కుర్చీలో కూర్చోబెట్టనున్నారు.చెపాక్ తిరువల్లికెని నియోజకవర్గం నుంచి ఓఒంగా గెలుపొందిన ఉదయనిధి స్టాలిన్ 2022 డిసెంబర్‌లో కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిజానికి ఇప్పటికే ఆయనకు ఈ పదవి దక్కాల్సింది. కానీ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల పొలిటికల్‌గా కాస్త ఇబ్బందులు ఎదురయ్యాయి. అలాంటి సమయంలో పదవి ఇస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న ఉద్దేశంతో హైకమాండ్ ఆ నిర్ణయాన్ని వాయిదా వేసింది. ఇప్పుడు అంతా క్లియర్ కావడం వల్ల ఉప ముఖ్యమంత్రిని చేయాలని పట్టుదలతో ఉన్నారు ఎమ్‌కే స్టాలిన్. ఈ ఏడాది జనవరిలో ఉదయ నిధి స్టాలిన్ పెద్ద వివాదంలో ఇరుక్కున్నారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం డెంగీ, మలేరియా లాంటిదని అలాంటి వ్యాధుల్ని అంతం చేయాలని నోరు జారారు. కులం పేరుతో వివక్ష ఎందుకని ప్రశ్నిస్తూ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్స్ సంచలనం సృష్టించాయి. ఈ వివాదం కోర్టుల వరకూ వెళ్లింది. ఉదయనిధి స్టాలిన్‌ని కోర్టులు మందలించాయి కూడా. సుప్రీంకోర్టు కూడా కలగజేసుకోవాల్సి వచ్చింది. ఇదంతా సద్దుమణిగింది అనుకునేలోగా ప్రభుత్వానికి మరో షాక్ తగిలింది. కల్లకురిచ్చి జిల్లాలో కల్తీ మద్యం కలకలం రేపింది. కల్తీ మద్యం సేవించి దాదాపు 65 మంది ప్రాణాలు కోల్పోయారు.లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఈ ఘటన జరగడం ప్రభుత్వానికి సవాల్ విసిరింది. అప్పటికప్పుడు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ రావాల్సిన చెడ్డ పేరు వచ్చింది. అయితే...ఉదయనిధి స్టాలిన్‌ని డిప్యూటీ సీఎం చేసే విషయంలో ఎమ్‌కే స్టాలిన్‌దే తుది నిర్ణయమని పార్టీలోని కీలక నేతలు స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ నిత్యం విమర్శలు గుప్పిస్తుంటారు ఉదయనిధి స్టాలిన్. లోక్‌సభ ఎన్నికల్లో గట్టిగా ప్రచారం చేశారు. పార్టీ మెజార్టీ సీట్లు గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించారు. మదురైలో ఎయిమ్స్ ప్రాజెక్ట్ ఇస్తామని చెప్పి కేంద్రం మోసం చేసిందంటూ చేసిన ప్రచారం బాగానే కలిసొచ్చింది. ప్రస్తుతానికి పార్టీని ముందుండి నడిపించే సత్తా ఉదయనిధికి ఉందని సీఎం భావిస్తున్నారుఅందుకోసమే వీలైనంత త్వరగా డిప్యూటీ సీఎం చేయడం, ఇటు పార్టీకి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు సులువుగా ఉంటుందని స్టాలిన్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది.మరోవైపు గతంలో తండ్రి కరుణానిధి సీఎంగా ఉన్నప్పుడే డిప్యూటీ సీఎం అయ్యాక పార్టీలో స్టాలిన్ మంచి పట్టు సాధించగలిగారు. ఇప్పుడు తన కుమారుడు ఉదయినిధి స్టాలిన్‌కు కూడా అదే ఫార్ములా ఉపయోగపడుతుందని గట్టిగా భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ విషయం అధికారికంగా ప్రకటన రానప్పటికీ డీఎంకేలో కీలక నేతల ద్వారా అందిన సమాచారం మేరకు వీలైనంత త్వరగా స్టాలిన్ తన నిర్ణయాన్ని అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

# నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్లే రోడ్డు ప్రమాదాలు

**జిల్లా జడ్జి సునీత కుంచాల**
**మైనర్లకు వాహనాలు ఇచ్చి శిక్షలకు గురికావద్దని తల్లిదండ్రులకు హితవు**
**న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**
**పంద్రాగస్టు తర్వాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తాం : సీ.పీ వెల్లడి**














నిజామాబాద్, జూలై 20(లోకంతీరు) : నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం 'మైనర్ డ్రైవింగ్ - డ్రంకెన్ డ్రైవింగ్' అంశంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా జడ్జి సునీత కుంచాల ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని, వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు



సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం చేకూరుస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. దీనిని నివారించాలని లక్ష్యంతో ప్రభుత్వం కఠిన చట్టాలను అమలులోకి తెచ్చిందని, మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారితో పాటు తల్లిదండ్రులకు కూడా చట్ట ప్రకారం మూడేళ్ళ కారాగార శిక్ష, రూ. 25 వేల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతించకూడదని, లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని జిల్లా జడ్జి హితవు పలికారు. నేటి సమాజంలో అత్యధికమంది యువకులు, విద్యార్థులు రోడ్డు ప్రమాదాల గురించి ఏమాత్రం పట్టింపులేనితనం ప్రదర్శిస్తున్నారని, ఇష్టారీతిన వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులై నిండు ప్రాణాలు కోల్పోతున్నారని, ఎదుటివారికి నష్టం చేకూరుస్తున్నారని




అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి బయటికి వెళ్ళేటప్పుడు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబం మొత్తం చిన్నాభిన్నం అయ్యే దుస్థితి నెలకొంటుందని అన్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి గంటకు 19 మంది మృత్యువాత పడుతున్నారని, ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశమని, ప్రతి ఒక్కరు దీని గురించి ఆలోచించాలని హితవు పలికారు. ఎన్ని చట్టాలు వచ్చినా, ప్రభుత్వ యంత్రాంగం ఎంతటి కఠిన చర్యలు చేపట్టినా కూడా, మీ ఆలోచనా విధానాల్లో మార్పు రానంతవరకు రోడ్డు ప్రమాదాల పరిస్థితిలో మార్పు రాదని అభిప్రాయపడ్డారు. సమాజానికి మనవంతు బాధ్యతగా మనం ఏం చేస్తున్నాం అనేది ప్రతి ఒక్కరు ఎవరికివారు ఆత్మవిమర్శ చేసుకుని విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్ధదాయకమని జాగ్రత్తలు సూచించారు. రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే, తల్లిదండ్రులు పడే మానసిక క్షోభ వర్ణనాతీతమని అన్నారు. ఒకవేళ ప్రాణాలు దక్కినా, తీవ్ర గాయాలపాలై అచేతనావస్థకు చేరితే ఇతరులపై ఆధారపడి జీవితం గడపాల్సి రావడం ఎంతో దుర్భరంగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఇకపై మైనర్లు వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలయ్యేలా చూస్తామన్నారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు ధరించకపోవడం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ టేక్ చేయడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో గడిచిన ఏడాదిన్నర కాలంలోనే రోడ్డు ప్రమాదాలలో 550 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దేశవ్యాప్తంగా చూస్తే, 2018 నుండి 2022 వరకు ఐదేళ్ల వ్యవధిలో 22.15 లక్షల వరకు రోడ్డు ప్రమాద ఘటనలు చోటుచేసుకుని, 8 లక్షల మంది అకాలమరణం చెందారని సీ.పీ ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగర జనాభా మూడున్నర లక్షలు కాగా, ప్రమాదాలలో అంతకు రెట్టింపు సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారంటే రోడ్డు ప్రమాదాల తీవ్రత ఏ స్థాయిలో ఉందనేది అర్థం చేసుకోవచ్చని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రమాదాల పెచ్చుమీరేందుకు కారణమవుతోందని ఆక్షేపించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యంగా యువత అతివేగాన్ని మానుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో అప్రమత్తతో వాహనాలు నడపాలని సీ.పీ హితవు పలికారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. వచ్చే ఆగస్టు 15 తరువాత హెల్మెట్ నిబంధనను తప్పనిసరి చేస్తామని, హెల్మెట్ ధరించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులో టీ.జీ.ఎస్.పీ 7వ బెటాలియన్ కమాండెంట్ రోహిణీ ప్రియదర్శిని, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఆర్మూర్ ఏ.సీ.పీ బస్వారెడ్డి, బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఆయా కళాశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురువు ఏ విద్య నేర్పినా పూజ్యనీయుడే

**-నేడు గురు పౌర్ణమి (వ్యాస పౌర్ణమి)**



సనాతన భారతీయ సంప్రదాయంలో గురువుకు విశేషమైన స్థానం ఉంది. అంతటి ఖ్యాతి గలిగిన గురువును పూజించడానికి విశిష్టమైన రోజును మన పెద్దలు ఎప్పుడో నిర్ణయించారు. అదే గురు పౌర్ణమి. ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురు పౌర్ణమి' లేదా 'వ్యాస పౌర్ణమి' అని అంటారు. ఇదే రోజు వ్యాస మహాముని జన్మతిథి కావున మహాపర్వదినంగా అనాది కాలం నుంచీ భావిస్తున్నారు. ఈ రోజున గురుభగవానుడిని, వ్యాస మహర్షి, దత్తాత్రేయున్ని, సాయిబాబాను పూజించేవారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. 'గురుర్బ్రహ్మ గురుర్విష్ణర్ గురుర్దేవో మహేశ్వర :గురుసాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమ :' గురుపూజకు శ్రేష్టమైన గురు పౌర్ణమి విశిష్ఠత ఏమిటో తెలుసా? పూర్వం వారణాశిలో కడుపేద బ్రాహ్మణ దంపతులు ఉండేవారట.ఆ బ్రాహ్మణుని పేరు వేదనిధి. ఆయన సతీమణి పేరు వేదవతి. వీరిరువురు ఎల్లప్పుడూ చక్కని ఆధ్యాత్మిక చింతనతో భక్తి జ్ఞానము కలిగి జీవించేవారు. ఇంకా సంతాన భాగ్యము కోసం ఎన్ని నోములు నోచినా, ఎన్ని వ్రతాలు చేసినా ఫలితం లేకపోయింది.ఒకనాడు వేదనిధికి ప్రతిరోజూ మధ్యాహ్న సమయమందు వ్యాసభగవానులు రహస్యంగా గంగానదికి స్నానానికై వస్తూ ఉంటారని తెలుస్తుంది. ఎలాగైనా సరే వ్యాసమహర్షి దర్శనం పొందాలని ప్రతిరోజు వేయికళ్ళతో వెతక నారంభిస్తాడు. ఈ క్రమంలో ఒకరోజు ఒక భిక్షువు రూపం ధరించి దండధరుడైన వ్యక్తిని వేదనిధి దర్శిస్తాడు.వెంటనే వేదనిధి వారి పాదాలను ఆశ్రయిస్తాడు. దానికి ఆ భిక్షువు చీదరించుకుని కసురుకుంటాడు. అయినా సరే పట్టిన పాదాలను మాత్రము విడువకుండా మహానుభావా తమరు సాక్షాత్తు వ్యాసభగవానులని నేను గ్రహించాను. అందుచేతనే మిమ్మల్ని శరణు పొందగోరుచున్నాను అంటాడు.ఆ మాటలు విన్న ఆ భిక్షువు గంగానది ఒడ్డువైపునకు నలుదిశలా బిత్తరి చూపులు చూస్తూ, ఇంకా తనను ఎవరైనా చూస్తున్నారేమోనని తలచి వెంటనే వేదనిధిని ఆప్యాయంగా చేరదీసి, ఏమి కావాలో కోరుకోమంటారు.ఈ క్రమంలో రేపు నా తండ్రిగారి పితృకార్యము. దానికి తమరు బ్రాహ్మణార్థమై భోజనానికి మా ఇంటికి తప్పక దయచేయాలని వేడుకుంటాడు. అందుకు ఆ మహర్షి వేదనిధి ఆహ్వానాన్ని అంగీకరిస్తాడు. అనంతరం ఎంతోసంతోషంగా ఇంటికి చేరుకున్న వేదనిధి తన సతీమణికి గంగానదీతీరాన జరిగిన వృత్తాంతమంతా వివరిస్తాడు. మరుసటిరోజు ఉదయమే ఇచ్చిన మాటప్రకారం వారిగృహానికి విచ్చేసిన వ్యాస మహర్షిని ఆ దంపతులు సాదరంగా లోనికి ఆహ్వానించి అతిథి సత్కారము చేసి పూజిస్తారు. అనంతరం దేవతార్చనకు తులసీదళాలు, పువ్వులను సిద్ధం చేస్తారు.వారి పూజ అనంతరం ఎంతోశుచిగా వంటకాలను సిద్ధపరిచి శ్రాద్ధవిధులను విధి విధానంగా నిర్వహిస్తారు. అనంతరం ఆ దంపతులు ఆ వ్యాస భగవానునికి సాష్టాంగ నమస్కారం చేస్తారు. వారి ఆతిథ్యానికి ఎంతో సంతుష్టులైన ఆ ముని శ్రేష్ఠుడు.. ఓ పుణ్య దంపతులారా.. మీకు ఏమి వరం కావాలో కోరుకోండి అని అంటాడు.ఎన్ని నోములు, వ్రతాలు చేసినా సంతానభాగ్యము మాత్రము మాకు కలుగలేదు. అని బదులు పలుకుతారు. అందుకు త్వరలోనే మీకు తేజోవంతులు, ఐశ్వర్యవంతులు అయిన పదిమంది పుత్రసంతతి కలుగుతుందని ఆశీర్వదిస్తాడు. ఈ క్రమంలో వేదనిధి, వేదవతి దంపతులు వ్యాసముని అనుగ్రహంతో సుఖసంతోషాలు, అంత్యమున విష్ణుసాయుజ్యాన్ని పొందగలిగారు. హిందూ పురాణాల ప్రకారం.. సత్యవతి, బ్రాహ్మణ ఋషి పరాశరులకు జన్మించిన వేద వ్యాసుడు, ఏడుగురు అమరులలో ఒకరని, ఇప్పటికే గ్రహాలపై సంచరిస్తున్నాడని నమ్ముతారు. కాబట్టి వ్యాస పూర్ణిమ రోజున ఆ మహామునిని ప్రార్థిస్తే ఆయన అనుగ్రహము పొందిన వారము అవుతాము.

# నిరుద్యోగులకు 6 నుంచి 10 వేలు

ముంబై, జూలై 20, (న్యూస్ పల్స్)మహారాష్ట్రలోని ఏక్ నాథ్ శిండే ప్రభుత్వం సంచలన పథకాన్ని ప్రకటించింది. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు భారీ నిరుద్యోగ భృతిని ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా 12వ తరగతి పాసైన వారికి నెలకు రూ.6 వేల భృతిని ప్రభుత్వం అందించనుంది. డిప్లొమా పూర్తి చేసిన వారికి నెలకు రూ.8 వేలు లభించనుంది. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారికి అత్యధికంగా నెలకు రూ.10 వేలు ప్రభుత్వం ఇవ్వనుంది. విద్యార్థులు తమ చదువు పూర్తి చేసుకొని ఉద్యోగం సాధించేవరకూ అండగా ఉండే ఉద్దేశంతో ఈ ఆర్థిక సాయం ప్రకటించినట్లుగా ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే వెల్లడించారు. తొలి ఏకాదశి సందర్భంగా పండరిపూర్‌లో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రకటించారు.ఈ భారీ పథకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగానే ఈ సమయంలో ప్రకటించింది. మరికొద్ది నెలల్లో మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో నిలదొక్కుకోవడం కోసమే ఏక్ నాథ్ షిండే ప్రభుత్వం ఈ పథకాన్ని ఇప్పుడు తెచ్చిందని చెబుతున్నారు. ఈ పథకం అమలు చేస్తే ప్రభుత్వంపై ఏకంగా రూ.5,500 కోట్ల భారం పడనుంది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ పథకాన్ని ప్రకటిస్తూ.. 'లాడ్లీ బెహన్ యోజన' పథకం గురించి కూడా ప్రస్తావించారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. త్వరలోనే నెలకు రూ.1500 మా అక్కాచెల్లెళ్ల ఖాతాలో జమ చేస్తామని అన్నారు. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం జూలై 1, 2024 నుండి అమలు చేస్తామని చెప్పారు. అందుకే, అన్నదమ్ముల కోసం కూడా కొత్త పథకాన్ని మొదలుపెట్టినట్లు చెప్పారు.లబ్ధిదారుల ఎంపిక కూడా ఇలా ఉంటుందని సీఎం చెప్పారు. చదువు పూర్తయిన యువకుడు ఏడాదిపాటు పరిశ్రమ లేదా పరిశ్రమయేతర కంపెనీలో అప్రెంటిస్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత అక్కడ వర్క్ ఎక్స్ పీరియన్స్ సంపాదించి, ఆ అనుభవంతో ఉద్యోగం కూడా సంపాదించుకోవచ్చు. ఒక విధంగా ఈ పథకం ద్వారా స్కిల్ కలిగిన మానవవనరులను సృష్టిస్తున్నట్లు ఏక్ నాథ్ షిండే చెప్పారు. రాష్ట్రంతో పాటు దేశంలోని పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువతను అందించబోతున్నామని అన్నారు.

# ఆస్తి కోసం దారుణం

## తండ్రిపై దాడి చేయించిన తనయుడు

హైదరాబాద్,ఆస్తి కోసం కన్న కొడుకే ఓ వృద్ధ తండ్రి పై దాడి చేయించాడు. తన కొడుకు కోడలు, వారి బంధువుల నుండి ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలని బాధిత తండ్రి కళ్లెం నర్సింహా రెడ్డి తెలంగాణ డిజిపి ని కలిసి వేడుకున్నాడు. హైదరాబాద్ దోమలగూడ కి చెందిన కళ్లెం నర్సింహా కొడుకు చంద్ర శేఖర్ రెడ్డి , కోడలు పద్మలతలు ఆస్తి కోసం పద్మలత తన బావ అయిన కొంపల్లి కి చెందిన ఎంఖీ గార్డెన్స్ యజమాని సాదా నర్సింహా రెడ్డి తో తన పై దాడి చేయించాడని బాధిత తండ్రి పిర్యాదు లో పేర్కొన్నాడు. మాజీ మంత్రి మల్లా రెడ్డి ప్రొద్భలంతో, అండతో ఆదివారం సాదా నర్సింహా రెడ్డి కుటుంబ గెట్ టూ గెదర్ ఉందని తనను పిలిపించి.. మల్లా రెడ్డి తో పాటు మరో పది మంది పెద్దల సమక్షంలో తన పై తీవ్ర పదజాలంతో దుర్భాదలడుతూ తల పై దాడి చేసి చితక బాదాడని తెలిపాడు. దీంతో తాను రెండు రోజులు అపోలో ఆసుపత్రి లో చికిత్స పొందానని చెప్పారు. తన కొడుకు కోడలు ఆస్తి కోసం తాను ఇస్తానని చెప్పినా కూడా వినకుండా నాపై ఆకారణంగా దాడి చేసి బెదిరించాడని అన్నాడు. తనకు తన కొడుకు, కోడలు, సాదా నర్సింహా రెడ్డి ల నుండి ప్రాణహాని ఉందని తనకు రక్షణ కల్పించేలా పోలీసులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ కళ్లెం నర్సింహా రెడ్డి వేడుకుంటున్నాడు.

# బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ..

## 105కు చేరిన మృతుల సంఖ్య



ఢాకా: ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ అంశంపై బంగ్లాదేశ్(ఃజీనిణశ్రీజీటవబష్ట)లో యువత భగ్గుమంటున్న విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా అల్లర్లు చోటుచేసుకుంటున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా కర్ఫ్యూ(అబీటీటవలి) విధించారు. విద్యార్థి నిరసనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ఇప్పటి వరకు 105 మంది మరణించారు. మరో వైపు బంగ్లాదేశ్‌లో ఉన్న 245 మంది భారతీయ పౌరులు స్వదేశం తిరిగి వచ్చారు. బంగ్లాలో గత మూడు వారాల నుంచి నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. శాంతియుత పరిష్కారం కోసం విద్యార్థులు ప్రభుత్వంతో చర్చలు నిర్వహించాలని ప్రధాని షేక్ హసీనా తెలిపారు.బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం 1971లో జరిగిన యుద్ధంలో మరణించిన వారి వారసులకు ప్రభుత్వ ఉద్యోగ రిజర్వేషన్‌లలో 30 శాతం కోటా కల్పిస్తున్నారు. అయితే ఇప్పటికైనా ఈ పద్ధతిని మార్చి ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు ఇవ్వాలని అక్కడి వర్సిటీల విద్యార్థులు, ప్రజలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆందోళనకారులు బుధవారం రెండు బస్సులకు నిప్పు పెట్టారు.ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో పోలీసులు రబ్బరు బులెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. కొన్నిచోట్ల అధికార అవామీ లీగ్ విద్యార్థి సంఘం నాయకులు.. ఆందోళనకారులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఘర్షణలు జరిగాయి. గురువారం రాంపురా ప్రాంతంలోని టెలివిజన్ భవన్‌లో మీడియా ప్రతినిధులతో సహా చాలామంది చిక్కుకుపోయారు.

# ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

-అత్యవసర సమయంలో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వండి

-రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్

మంథని,గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు ఈ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సీపీ తెలిపారు.ఎడతెరపీ లేకుండా వర్షాలు కురుస్తున్నందున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజల భద్రత మరియు ప్రాణ రక్షణ ను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్ మరియు పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది అని సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లకూడదని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. చెట్ల కింద,పాడైన భవనాలు కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫర్మర్స్ ముట్టుకోరాదన్నారు. ఎవ్వరు కూడా ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువులోకి,నాలాలు , డ్యామ్స్, వాటర్ ఫాల్స్ లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. అత్యవసరమైతేనే ఇంటి నుండి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్‌డబి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉదృతితో రోడ్లు తెగిపోయినా,ప్రవహించినా ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని, ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది.

# ఊరట కలిగిస్తున్న రుణమాఫీ

## అనర్హులకు ఆపేయడం మంచి పరిణామం

## జిల్లా రైతాంగంలో ఆనందోత్సాహం

నిజామాబాద్,జూలై20: తాజాగా రైతురుణమాఫీ కొంత ఆదుకున్నదని జిల్లా రైతాంగం అభిప్రాయ పడుతోంది. గతంతో పోలిస్తే ఈ మాఫీ తమకు ఊరట కలిగించేదే అని అన్నారు. గతంలో మాఫీ పేరుతో ప్రకటనలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. అనర్మలకు రుణయాఫీ చేయకపోవడం, రైతు భరోసా ఇవ్వకపోవడం మంచి నిర్ణయమని అన్నారు. గతంలో కార్లలో తిరిగే వారు డబ్బులు పోగేసుకునేందుకు వచ్చే వారని అన్నారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులన్ని గతేడాది వరదనీటిలో కొట్టుకు పోయాయి. సకాలంలో బ్యాంకు రుణాలు అందకపోయినా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి పంటలు సాగుచేశామని జిల్లా రైతులు వాపోతున్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరితో పాటు మొక్కజొన్న, పసుపు పంటలు వేస్తున్న రైతులు నష్టాలను చవిచూస్తున్నారు. నష్టపోయిన పంటలకు, ఆస్థులకు పరిహారం అందించాలన్న డిమాండ్ సర్వత్రా నెలకొంటోంది. ఇదిలావుంటే ప్రకృతి వైఫరీత్యాల కారణంగా జరిగిన నష్టాలకు కేందప్రభుత్వమే పరిహారం అందించాల్సి ఉంటుందని అధికార బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోగా, అతివృష్టి, అనావృష్టి కారణాల వల్ల పంటలను కోల్పోయే రైతులకు నష్టపరిహారాన్ని ఇచ్చి ఆదుకోవడం లేదు. కంటితుడుపు చర్యలకే పంట నష్టం సర్వేలు జరుగుతున్నాయి. పంట నష్టం గురించి అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చినప్పుడు తమకు ఎంతో కొంత నష్టపరిహారం వస్తుందని ఆశ పడుతున్నారు. వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు, ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షం, వడగండ్లు, కరువుతో పంట నష్ట పోయిన పరిహారం అందక రైతులు అ ప్పుల ఊబిలో కూరకపోతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం బీమా నిబంధనలు సడలించి గతంలో ఫస ల్ బీమా యోజన పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం లో బ్యాంకుల్లో రుణాలు పొందిన రైతులతో పాటు పొందని రైతులకు అవకాశం కల్పించేవారు. పంట రుణాలు పొందిన రైతులకు బీమా తప్పని సరి. రుణాలు పొందిన వారు ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాల్సి ఉంటుంది. ఎకరం చొప్పున ప్రీమియం చెల్లించడం ద్వారా పైరు నాటు వేసినప్పటి నుంచి కొత కోసే వరకు పంట నష్టానికి బీమా కంపెనీలు బాధ్యత వహిస్తుంటాయి.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు భరోసా లేకుండా పోతోంది. పంటల సాగు సమయంలో ప్రకృతి వైపరీత్యాలకు రైతన్న తీ వ్రంగా నష్టపోతుండగా, ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలవుతున్నారు. ప్రకృతి వైపరిత్యాలకు దెబ్బతిన్న పంటలకు రైతులను ఆదుకునేందుకు ఫసల్ బీమా పథకం, పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేం దుకు పలు పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్నప్పటికీ అన్న దాతలకు మాత్రం ఎలాంటి ప్రయోజనలు చేకూరడం లేదు. ఈ పథకాలకు ప్రభుత్వాలు మధ్యంతరంగా నిలిపివేయడంతో అమలుకావడం లేదు. పంట నష్టం సర్వేలతోనే అధికారులు సరిపెడుతున్నారు. ఇవి కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయి. నష్టం పరిహారం సకాలంలో అందించకపోవడంతో రైతులకు అప్పులే మిగులుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గతంలో ఫసల్‌భీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రకృతి వైఫరీత్యాల సమయంలో దెబ్బతిన్న పంటలకు ఈ పథకం ద్వారా రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించేవారు. ఈపథకంలో లోపాలున్నాయనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ప్రత్యామాయ్నంగా మరో పథకం ఏవి తీసుకురాలేదు. ప్రకృతివైఫరీత్యాలతో మూడేళ్లుగా నష్టపోతున్న రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. రైతులు ఏ కారణంతో చనిపోయిన రైతుబీమా అమలుచేస్తున్న ప్రభుత్వం పంట నష్టపోతే ఆర్థిక భరోసా మాత్రం ఇవ్వడం లేదు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

## ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి

## నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు

హైదరాబాద్,జూలై 20: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో

అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

# రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

## సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు

## కకష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు

## అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం

## తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి

## వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్

హైదరాబాద్,జూలై 20: రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే గుణం కమ్మవారిదని చెప్పారు. వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్ కు ఒక కబ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2023కి ముందే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు, ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది.. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి.. పది మందికి ఉపయోగపడాలి అనుకుంటా రు. నేను ఎక్కడ ఉన్నా... వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఇకపోతే జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత జటట్ఇ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో పునరావాస గ్రామాల్లో ఆందోళన

## వరద ఉధృతి వస్తుందన్న భయంతో జీవనం

జంగారెడ్డిగూడెం,జూలై20:గోదావరి, శబరి నదుల ప్రవాహ ఉధృతికి పోలవరం నిర్వాసిత మండలాలైన విఆర్.పురం, చింతూరు, ఎటపాక, కూనవరంలో గ్రామాల ప్రజలు ఆందోళనలో ఉన్నారు. వరద పెరిగితే గతేడాది లాగే మళ్లీ జలదిగ్బంధం తప్పదన్న ఆందోళనలో ఉన్నారు. వరదలకు పోలవరం నిర్మాణంలో లోపాలే కారణమని అంటున్నారు. గతేడాది ఎగువన కురిసిన భారీ వర్షాలకు ఉప్పొంగిన గోదావరి పోలవరం నిర్వాసిత మండలాలను నిలువునా ముంచేసింది. గతంలో ఎంత వరద వచ్చినా త్వరగానే తగ్గిపోయేదని ప్రస్తుతం తెలియని పరిస్థితి ఉందని ఎటపాక వాసులు వాపోయారు. వరద ప్రభావం ఇంతలా పెరగడానికి ప్రణాళిక లేని పోలవరం నిర్మాణమే కారణమని బాధితులు అంటున్నారు. ప్రభుత్వం నుంచి అందే సహకారం అంతంత మాత్రంగానే ఉందని ముంపు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

# డాలర్ దూకుడును అడ్డుకునే చర్యలేవీ

## రూపాయ విలువ పతనం అవుతున్నా పట్టింపు ఏదీ

## దిద్దుబాటు చర్యలపై కానరాని ఆసక్తి

న్యూఢిల్లీ,జూలై20: ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి తీవ్ర ఒడిదుడుకుల్లోనే ట్రేడ్ అవుతున్నది. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయికి పతనమైంది. దేశీయ కరెన్సీ.. ఒకానొక దశలో మునుపెన్నడూ లేనివిధంగా తొలిసారి 83.72 స్థాయిని తాకింది. దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన మద్దతు రూపాయిని ముంచేస్తున్నది. రూపాయి మారకం విలువ డాలర్‌తో చూస్తే 83.72 దాటింది. రానున్న రోజుల్లో మరింత పతనం కావచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఎగుమతుల కంటే దేశ దిగుమతులు ఎక్కువగా ఉండటం, దేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ పెట్టుబడులు క్షీణిస్తుండటవే ఇప్పుడు ప్రధానంగా రూపాయి విలువను వేగంగా దిగజార్చుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీనిని అడ్డుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అలాగే నిపుణుల సలహాలు తీసుకోవడం లేదు. దేశంలో చర్చ చేయడం లేదు. పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం లేదు. గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతుండటం కూడా రూపాయిని ఒత్తిడికి లోనుచేస్తున్నాయని అంటున్నారు. అయితే దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగుస్తుండటం రూపాయికి కొంత జోష్‌ను తెస్తున్నదని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని అభివర్ణిస్తున్నారు. పది సంవత్సరాల పాలనలో నరేంద్ర మోడీ సాధించిన ఘనతలు లేదా విజయాలు అంటూ నిత్యం వండి వారుస్తున్న కథనాలకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదు. రూపాయిని పట్టుకుంటే తెలిసిపోతుంది. మన దేశం కొనుగోలు చేస్తున్న ముడి చమురు ధర పదేండ్ల నాటి స్థాయికి పెరిగిందన్న వార్తలను కొట్టిపారేయలేం. మంచి రోజుల పేరుతో అధికారాన్ని పొంది బాదిన తీరును, చమురు మీద పెంచిన పన్నులను పక్కన పెడితే రూపాయి విలువ పతనాన్ని అరికట్టలేని అసమర్ధత కారణంగా ఈ రోజు మనం ప్రతి పీపాకు పదేండ్ల నాటి కంటే అదనంగా చెల్లిస్తున్నాము. అందువలన పదేండ్ల క్రితం, ఇప్పుడు ముడి చమురు ధర ఒకే విధంగా ఉన్నప్పటికీ మనం చెల్లించే మొత్తం భారీగా పెరిగింది. రూపాయి విలువను కాపాడలేదంటూ నరేంద్ర మోడీతో సహా బిజెపి నేతలందరూ మన్మోహన్ సింగ్ సర్కార్‌ను దులిపి వేశారు. మోడీ సర్కార్ నిర్వాకానికి ఇప్పుడు దేశ ప్రజలందరూ మూల్యం చెల్లించాల్సి వస్తోంది.ఇప్పటికే ఎనిమిది సంవత్సరాల ద్రవ్యోల్బణ రికార్డును మోడీ సర్కార్ అధిగమించింది. పెట్రోలు, డీజిలుకు కూరగాయల సాగుకు నేరుగా సంబంధం లేకున్నా రవాణా,సాగు, ఇతర ఖర్చు పెరిగి వాటి ధరలు కూడా పెరుగుతాయి. చమురు దిగుమతులను తగ్గించి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేస్తానని చెప్పిన నరేంద్ర మోడీ గత ఎనిమిదేండ్లలో ఉన్న ఉత్పత్తిని కూడా కొనసాగించలేని స్థితిలోకి చమురు సంస్థలను నెట్టారు. దేశంలో జనం ధరల పెరుగుదలతో అల్లాడిపోతుంటే రష్యా నుంచి చవకగా దిగుమతి చేసుకున్న ముడి చమురును శుద్ధి చేసి ఐరోపా దేశాల కోసం ఎగుమతి చేస్తున్నారంటే దీని వలన లబ్ది పొందేది ఎవరన్నది ఆలోచించాలి. ఐరోపా దేశాల నుంచి వాటికి ప్రతిగా నరేంద్ర మోడీ పలుకుబడితో తక్కువ ధరలకు సరకులను దిగుమతి చేసుకుంటున్నామా అంటే అదీ లేదు. మొత్తంగా కార్యదక్షత లేని నాయకుడి నిర్ణయాల కారణంగా మనం నష్టపోతున్నాం.

# శ్రీరాం సాగర్‌లోకి భారీగా వరదనీరు

## మత్తడి వాగులోకి చేరుతున్న వరద

నిజామాబాద్,జూలై 20: నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టు 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1066.30 అడుగులుగా ఉంది. ఎస్సారెస్పీ నీటి నిల్వ సామర్థ్యం 80.5టీఎంసీలు అయితే వరద ప్రవహానికి ప్రస్తుతం 17.662 టీఎంసీలుగా ఉంది.ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి వరద నీరు చేరుతుంది. విద్యార్థులు పాఠశాలలకు , ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలో ప్రధానమైన ముత్తడి వాగు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరడంతో ప్రాజెక్టు నీటిమట్టం 275.85 మీటర్ల కు చేరింది. మరో రెండు మీటర్లు నీరు చేరితే ప్రాజెక్టు నిండుతుందని ఏఈ హరీష్ తెలిపారు.

# మంట కలుస్తున్న కుటుంబ బంధం (చింతన)!

తిరుమల,జూలై20: కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పాటు, నేను, నా భార్య అన్న కుటుంబం మాత్రమే స్థిరపడుతోంది. బంధాలు, బంధుత్వాలకు విలువలేని కాలం ఇది. ఆస్తుల పంపకాల విషయంలో బంధుత్వాలకు విలువ దక్కడం లేదు. ఆస్తులే పరమావధి అనుకుంటున్న వారు ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్ని బంధాలు మనిషి పెరిగి పెద్దయ్యాక ఏర్పరుచుకుంటాడు. స్నేహితులు, జీవిత భాగస్వామి ఇవన్నీ ఈ కోవకే చెందుతాయి. అయితే, ఏ బంధం ఎప్పుడు, ఎందుకు ఏర్పడుతుందో ఊహించలేం. ఒకసారి ముడిపడిన బంధాన్ని తుంచు కోకుండా ఉండటం మన ప్రవర్తనలోనే ఉంటుంది. ఆస్తి కోసం సోదర బంధాన్ని వదులుకోవడానికి సిద్ధపడతారు కొందరు. అదే ఆస్తిపాస్తులకు ఎక్కడ ఎసరు పెడుతుందో అని ఆప్యాయంగా పలకరించే సోదరికి కనిపించకుండా ముఖం చాటేసే వాళ్లూ ఉన్నారు. అవసాన దశలో ఉన్న తల్లిదండ్రులను భారంగా భావించి పేగుబంధా న్ని మరచి వారిని వృద్ధాశ్రమాల్లో పడదోసే ప్రబుద్ధులూ కోకొల్లలు. తన,పర అన్న భేదాలు పక్కన పెట్టి తల్లిదండ్రులతో తలపడడం, అన్నదమ్ములతో ఘర్షణ పడడం, అక్కా చెల్లెళ్లలతో గొడవలు పడడం అన్నది చూస్తున్నాం. కేవలం ఆస్తుల కోసమే ఇలా చేయడం దారుణం. బంధుత్వాలు పుట్టుకతో ఏర్పడతాయి. పుట్టగానే తల్లిదండ్రులనే బంధం కలుగుతుంది. ఆ ఇంట్లో వాళ్లతో రక్త సంబంధం ఏర్పడుతుంది. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, చిన్నమ్మ, పెద్దమ్మ, పెద్దనాన్న, మామయ్య ఇలాంటి బంధుత్వాలు పుట్టుకతో సహజంగా ఏర్పడతాయి. ఏ బంధ మూ శాశ్వతం కాకపోవచ్చు. కానీ, భౌతికంగా జీవించి ఉన్నంత కాలం వాటిని కాపాడుకోవడం మానవ ధర్మం.పసితనంలో అమ్మ తప్ప మరో బంధం తెలియదు. కాస్త పెద్దయ్యాక నాన్న, అన్నదమ్ములు అన్న స్పృహ కలిగి వారితో అనుబంధం పెరుగుతుంది. పెద్దయ్యే కొద్దీ సమాజంలోని రకరకాల వ్యక్తులతో బంధాలు ఏర్పడుతూ ఉంటాయి. అయితే, బంధాలు ఏర్పడటం ఎంత సులభమో, వాటిని నిలుపుకోవడం అంత కష్టం. లౌకిక ప్రపంచంలో అందరూ తోడు కోరుకునేవారే! కానీ, ఒకానొక దశలో ఏ బంధం కోసం అంతగా ఎదురుచూశారో, అదే బంధాన్ని ప్రతిబంధ కంగా భావిస్తుంటారు. అవసరార్థం ఏర్పరుచుకున్న బంధాల్లో ఇలాంటి కప్పదాటు వైఖరులు కనిపిస్తుంటాయి. లౌకిక సమాజంలో ఇలాంటి ఉదంతాలు తరచుగా చూస్తూనే ఉంటాం.

# సినిమా తీరు

## బన్నీ మెచ్చిన త్రివిక్రమ్ 'కాన్సెప్ట్' అదేనా?



టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ 'హీరో - డైరెక్టర్' కాంబినేషన్స్ లో అల్లు అర్జున్ - త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబో గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. వీరిద్దరి కలయికలో ఇప్పటి వరకూ వచ్చిన మూడు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. 'జులాయి', 'స/నీ సత్యమూర్తి' చిత్రాలు సూపర్ హిట్లుగా నిలిస్తే, 'అల వైకుంఠపురములో' బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ క్రమంలో దర్శక హీరోలు నాలుగో సినిమా కోసం చేతులు కలపబోతున్నట్లు ఇప్పటికే ప్రకటన వచ్చేసింది. తాజాగా అల్లు అర్జున్ సన్నిహితుడు నిర్మాత బన్నీ వాస్ ఈ క్రేజీ ప్రాజెక్ట్ కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.అల్లు అర్జున్ - త్రివిక్రమ్ సినిమాకి లైన్ ఫిక్స్ అయిందని బన్నీ వాసు తెలిపారు. అది భారీ బడ్జెట్ ఫిల్మ్ అని, దీని కోసం నిర్మాతలు అంత ఫైనాన్స్ చేసే కార్పొరేట్స్ ను ఫైనాన్సియర్లను వెతుక్కోవాలని అన్నారు. త్రివిక్రమ్ కు పాన్ ఇండియా సినిమా తీసే సామర్థ్యం వుందని బన్నీకి చాలా నమ్మకం ఉంది.. వీళ్లిద్దరూ రెండేళ్లుగా మాట్లాడుకుని ఒక లైన్ ఫిక్స్ అయ్యారని చెప్పారు. కథ కంటే ఇది ఒక కాన్సెప్ట్ అని బన్నీ వాస్ పేర్కొన్నారు. ఇది చాలా బిగ్ ప్రాజెక్ట్ అని, దాని ప్రీ ప్రొడక్షన్‌కే ఏడాదిన్నర సమయం పడుతుందని బన్నీ వాస్ అన్నారు. దీంతో బన్నీ మెచ్చిన త్రివిక్రమ్ 'కాన్సెప్ట్' ఏంటబ్బా అని అభిమానులు ఆలోచిస్తున్నారు. నిజానికి త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎక్కువగా లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్లే చేశారు. ఆయన ఫిల్మోగ్రఫీ చూస్తే ఈ విషయం ఇట్టే అర్థమైపోతుంది. ఈ మధ్య కాలంలో అయితే అలాంటి కంటెంట్ నుంచి బయటకు రావడం లేదు. హిట్టయినా ఫ్లాప్ అయినా అదే టెంప్లేట్ తో సినిమాలు చేస్తూ వస్తున్నారు. ఈసారి కుటుంబం నేపథ్యంలో సినిమా వద్దని ఐకాన్ స్టార్ ఫ్యాన్స్ కోరుకున్నారు. 'పుష్ప' తో పాన్ ఇండియా స్టార్ గా మారిన తర్వాత, అల్లు అర్జున్ రేంజ్ తగ్గ అసాధారణమైన కంటెంట్ తో రావాలని ఆశిస్తున్నారు. అభిమానులు కోరుకున్నట్లు నిజంగానే త్రివిక్రమ్ శ్రీనివాస్ ఈసారి అల్లు అర్జున్ కోసం తన రూట్ మారుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకునే చిత్రాలకే పరిమితమైన దర్శకుడు.. ఇప్పుడు పాన్ ఇండియాని టార్గెట్ చేసే ఆలోచనలో ఉన్నారు. ఇందులో భాగంగానే బన్నీ కోసం ఓ కొత్త కాన్సెప్ట్ ను రెడీ చేస్తున్నారని సమాచారం. అయితే ఇది పురాణాలు ఇతిహాసాల స్ఫూర్తితో తీసే సోషియో ఫాంటసీ మూవీ అని అప్పట్లో టాక్ నడిచింది. త్రివిక్రమ్ తన సినిమాల్లో పురాణాలు ఇతిహాసాలను భాగం చేస్తుంటారు. ఏదో సందర్భంలో రామాయణం, మహాభారతాలకు సంబంధించిన డైలాగులు వినిపిస్తుంటాయి. ఎందుకంటే వాటి మీద ఆయనకు అంత పట్టుంది. మహాభారతం స్ఫూర్తితోనే అల్లు అర్జున్ కోసం స్క్రిప్ట్ రెడీ చేస్తున్నట్లుగా టాక్ వచ్చింది. ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ, ఇప్పుడు బన్నీ వాస్ మాటలతో మరోసారి బన్నీ-త్రివిక్రమ్ ప్రాజెక్ట్ చర్చకు వచ్చింది. ఇది గీతా ఆర్ట్స్ ఄ హారిక హాసిని క్రియేషన్స్ బ్యానర్స్ పై తెరకెక్కనుంది.

## కవ్వించే చూపులతో ఇస్మార్ట్ బ్యూటీ



నన్ను దోచుకుందువటే సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నభా నటేష్. హీరోయిన్ గా ఈ అమ్మడు మొదటి సినిమాతోనే మంచి పేరు సొంతం చేసుకుంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో ఈ అమ్మడు చక్కగా నటిస్తుందనే మంచి మార్కులను సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో మాస్ లేడీ పాత్ర లో నటించడం ద్వారా మరింతగా ఈ అమ్మడికి గుర్తింపు లభించింది. అయితే కరోనా కారణంగా ఇస్మార్ట్ శంకర్ మూవీ సక్సెస్ ఈమె కెరీర్ కి తోడ్పాటును అందించలేదు. ప్రస్తుతం మీడియం రేంజ్ సినిమాలు చేస్తూ కెరీర్ లో ముందుకు సాగుతుంది. - మరో హిట్ డైరెక్టర్ కి అడ్వాన్స్ ఇచ్చిన మైత్రీ హీరోయిన్ గా ఎక్కువ సినిమాలు చేయలేక పోయినా కూడా సోషల్ మీడియా ద్వారా మాత్రం రెగ్యులర్ గా ఫోటోలను షేర్ చేస్తూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఈ అమ్మడు ప్రస్తుతం డార్లింగ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. తాజాగా ఇన్ స్టాలో ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీ వేజ్ షో తో పాటు థైస్ అందాలను చూపిస్తూ విభిన్నమైన ఔట్ ఫిట్ తో నభా నటేష్ కవ్వించే చూపులతో ఫోటోలకు ఇచ్చిన ఫోజ్ కిల్లింగ్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేసినా కూడా పాపం నభా నటేష్ కి దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు అంటూ ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ అందాల విందు ఫోటోలను నెటిజన్స్ తెగ షేర్ చేస్తూ లైక్ చేసి వైరల్ చేశారు.

## ఈ 3 వంటింటి పదార్థాలు వర్షాకాలంలో వ్యాధులను దూరం చేస్తాయి. రోగనిరోధకతను పెంచుతాయి



వర్షం ఆహ్లాదరమైన వాతవరణం మరియు మనస్సుకు ఆనందాన్ని ఇస్తుంది. అయితే ఆహ్లాదంతో పాటు వ్యాధులను కూడా త్వరగా ప్రబళిస్తుంది. ప్రస్తుతం, తెలుగు రాష్ట్రాల్లోనే కాదు అనేక ప్రాంతాల్లో వర్షాలు బలంగా కనిపిస్తున్నాయి మరియు తెలంగాణాలో బారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు కూడా రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. వర్షాకాలంలో చలి మరియు వర్షం అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. పిల్లలు మరియు వృద్ధులు ముఖ్యంగా ఈ అంటు వ్యాధులకు గురవుతారు. వర్షాకాలంలో జలుబు దగ్గు, ఫ్లూ, టైఫాయిడ్ లాంటివి ఎక్కువగా వచ్చే వ్యాధులు. కోటీశ్వరులకు వల వెయ్యడం ఎలా ? అమ్మాయిలకు కోచింగ్ ఇస్తున్న మహిళ అటువంటి పరిస్థితిలో మనల్ని మనం ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉంచుకోవడానికి మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచుకోవడం చాలా ముఖ్యం. అందుకోసం ఆహారంలో సరైన మార్పులు చేసుకోవడం ద్వారా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేసుకోవచ్చు. దీని కోసం మీరు ఆయుర్వేద పదార్థాల సహాయం తీసుకోవచ్చు. రాగి వెజిటేబుల్ పాన్‌కేక్ / ఊతప్పం చలికాలంలో నోటికి కమ్మటి రుచితో..! ఈ రోజు నుండి 35 రోజుల పాటు సవాళ్ళను ఎదుర్కోబోతున్న 6 రాశుల వారు, చాలా జాగ్రత్తగా ఉండాలి! పరిహారాలు ఈ పదార్థాల సహాయంతో, మీరు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు మరియు జ్వరం మరియు జలుబు, దగ్గు, ఫ్లూ, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి అంటు వ్యాధుల నుండి దూరంగా ఉ ండవచ్చు. కాబట్టి కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే ఆయుర్వేద పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తులసి తులసి మన ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. తులసిని ఆయుర్వేదంలో "ది క్వీన్ ఆఫ్ హెర్బ్స్", "మదర్ మెడిసిన్ ఆఫ్ నేచర్" అని కూడా పిలుస్తారు. తులసి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పాటు. దాని ఔషధ గుణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. తులసిని ప్రతిరోజూ తీసుకోవడం వల్ల వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో దగ్గు, ఉ బ్బసం, అతిసారం, జ్వరం, విరేచనాలు, కీళ్లనొప్పులు, కంటి వ్యాధులు నివారించడంలో తులసి అద్భుతమైన ప్రయోజనాలను కలిగి ఉంది. నేటి రాశిఫలాలు: ఈ రోజు ఓ రాశి వారికి గ్రహాల స్థానం శుభప్రదంగా ఉ ంటుంది, కోర్కెలు నెరవేరుతాయి అల్లం వర్షాకాలంలో వ్యాధులను ఎదుర్కోవడానికి న్యాచురల్ రెమెడీ ఇది. అల్లంలో రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అల్లంలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడేటివ్ లక్షణాలు ఉంటాయి. అల్లం గొంతు నొప్పి నుండి త్వరగా ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. సాధారణ జలుబు మరియు ఫ్లూకి కారణమయ్యే రైనోవైరస్లను కూడా నిరోధిస్తుంది. 2025 వరకు కన్యారాశి వారి జీవితంలో జరిగేవి ఇవే..! ముందుగానే తెలుసుకోండి..! అల్లం-తులసి కషాయం చేయడానికి, ముందుగా తులసి ఆకులు మరియు తురిమిన అల్లంను నీటిలో 5-7 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తరువాత, తేనె మరియు నిమ్మరసంతో మిశ్రమాన్ని వడగట్టి, ఈ నీటిని గోరువెచ్చగా తాగాలి. ఈకషాయం తాగడం వల్ల వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది మరియు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. దాల్చినచెక్క దాల్చినచెక్క-లవంగాలను ముఖ్యంగా ఆహార తయారీలో గరం మసాలాగా ఉపయోగిస్తారు. కానీ ఈ దాల్చినచెక్క-లవంగంలో ఆహారానికి రుచిని జోడించడమే కాకుండా, చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. దాల్చిన చెక్కలో పాలీఫెనాల్స్ మరియు ప్రోయాంతోసైనిడిన్స్ మరియు యాంటీఆక్సిడెంట్ పుష్కలంగా ఉన్నాయి. ఇంకా సిన్నమైల్ అసిటేట్, సిన్నమైల్ ఆల్కహాల్ వంటి ముఖ్యమైన నూనెలు కూడా ఉన్నాయి. ఇవి యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలతో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. కాబట్టి, లవంగం-దాల్చిన చెక్క డికాషన్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ కషాయం చేయడానికి, ముందుగా ఒక పాన్‌లో ఒక దాల్చిన చెక్క మరియు నాలుగు-ఐదు లవంగాలను తీసుకోండి. ఈ రెండు పదార్థాలను నీటిలో 10 నిమిషాలు ఉడకబెట్టండి.

తరువాత, ఈ మిశ్రమాన్ని నీటిలో ఫిల్టర్ చేయండి. ఇప్పుడు 1 టీస్పూన్ తేనె మరియు నిమ్మరసం కలపండి మరియు ఈ సారం త్రాగాలి. ఈ డికాషన్ తాగడం వల్ల జ్వరం-జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు మన శరీరంలో రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది.

## మెగా ఫ్యామిలీ బెంగుళూరు వెళ్లేది అందుకేనా?

మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ ప్రతీ సంక్రాంతిని కుటుంబ సమేతంగా బెంగుళూరు ఫామ్ హౌస్ లో సెలబ్రేట్ చేసుకుంటారు? అన్న సంగతి తెలిసిందే. కుమార్తెలు, అల్లుళ్లు, కుమారులు, కోడలు, అక్కలు, చెల్లెళ్లు, మేనల్లుళ్లు, అన్నదమ్ములందరితో కలిసి ప్రత్యేకంగా వేడుక చేసుకోవడం అన్నది జరుగుతుంది. ఈ వేడుకలో కుదిరినప్పుడల్లా అల్లు అరవింద్ ఫ్యామిలీ కూడా పాల్గొంటుంది. సంక్రాంతి అంటే కుటుంబ సమేతంగా జరుపుకోవాల్సిన పండుగగా భావించి ప్రత్యేక శ్రద్ధతో అందర్నీ ఒకే తాటిపైకి తీసుకొచ్చి బెంగుళూరు తీసుకెళ్తారాయన. నా ఫాలోవర్స్ ఇలా అనుకోలేదు : రేణు దేశాయ్ ఇప్పటివరకూ ఇలా అందరికీ తెలిసిన నిజమిది. కానీ ఇలా అందర్నీ కలపడం వెనుక మరో బలమైన కారణం కూడా ఉందని తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ మధ్య కాలంలో చిరు-అల్లు అరవింద్ ఫ్యామిలీ మధ్య దూరం పెరిగిందని మళ్లీ మీడియాలో ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ వైకాపా అభ్యర్థిని బలపరచడంతో రచ్చ ఏ రేంజ్ లో జరిగిందో విధితమే. తాజాగా ఈ వివాదంపై ఆ కుటుంబంతో సన్నిహితంగా ఉండే బన్నీవాస్ స్పందించారు.. నేను 20 ఏళ్ల నుంచి మెగా-అల్లు ఫ్యామిలీను దగ్గరగా చూస్తున్నాను. ఆరెండు కుటుంబాలు కలిసి ఉండాలని చిరంజీవి గారు ఎప్పుడూ తాపత్రయ పడతారు. అందుకోసమే ప్రతీ సంక్రాంతికి అందర్నీ బెంగుళూరు తీసుకెళ్తారు. అంత మందిని తీసుకెళ్లడం చిన్న విషయం కాదు. చాలా ఖర్చు అవుతుంది. దానికి కారణం అందరూ కలిసి ఉండాలి అనేది ఆయన కోరిక. ఇలా కలిసి ఉ న్నామని చెప్పడం. ఏ కుటుంబంలోనైనా ఒకరు తీసుకున్న నిర్ణయాల వల్ల చిన్న చిన్న ఇబ్బందులు వస్తుంటాయి. కానీ ఇవి జస్ట్ పాసింగ్ క్లౌడ్స్ లాంటివే. వాటిని సీరియస్ గా తీసుకోవాల్సిన పనిలేదు. వాళ్లంతా కలిసి ఉండాలనే అంతా కోరుకునేది. వాటిని భూతద్దం పెట్టి చూడాల్సిన పనిలేదు' అని అన్నారు.



## అందానికే మరో అందం....






## ఈ నెల 26 నుంచి పారిస్ ఒలింపిక్స్.. కేంద్రం ఏ క్రీడకు ఎక్కువ ఖర్చు చేసిందో తెలుసా..?




ఈ నెల 26 నుంచి ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో '2024 ఒలింపిక్ క్రీడలు జరగనున్నాయి. ఇంచుమించుగా నెలరోజులపాటు జరగనున్న ఈ క్రీడలు ప్రపంచ క్రీడాభిమానులకు కనువిందు చేయనున్నాయి. ఈ ఒలింపిక్స్ క్రీడల సన్నద్ధత కోసం భారత ప్రభుత్వం భారీగా ఖర్చు చేసింది. ప్రధాన క్రీడల కోసం ఏకంగా కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏ క్రీడల కోసం ఎంత ఖర్చు పెట్టింది..? అన్నింటికంటే ఎక్కువగా ఏ క్రీడల కోసం ఖర్చు చేసింది అనే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కాగా కేంద్ర సర్కారు అన్ని క్రీడల కంటే ఎక్కువగా అథ్లెటిక్స్‌కు ఖర్చు చేసింది. అథ్లెటిక్స్ కోసం ఏకంగా రూ. 96.08 కోట్లు ఖర్చు పెట్టింది. ఆ తర్వాత అత్యధికంగా బ్యాడ్మింటన్ కోసం భారత్ ఖర్చు చేసింది. బ్యాడ్మింటన్ కోసం రూ. 72.03 కోట్లను ప్రభుత్వం ఖర్చు పెట్టింది.ఆ తర్వాత వరుసగా బాక్సింగ్‌కు రూ. 60.93 కోట్లు, షూటింగ్‌కు రూ. 60.42 కోట్లు, హాకీకి రూ. 41.3 కోట్లు, ఆర్చరీకి రూ. 39.18 కోట్లు, రెజ్లింగ్‌కు రూ. 37.8 కోట్లు, వెయిట్‌లిఫ్టింగ్‌కు రూ. 27 కోట్లు, టేబుల్ టెన్నిస్‌కు రూ. 12.92 కోట్ల చొప్పున కేంద్రం ప్రభుత్వం ఖర్చు చేసింది. అదేవిధంగా జూడోకు రూ. 6.33 కోట్లు, స్విమ్మింగ్‌కు రూ. 3.90 కోట్లు, రోయింగ్‌కు రూ. 3.89 కోట్లు, సెయిలింగ్‌కు రూ. 3.78 కోట్లు ఖర్చు పెట్టింది. ఇక గోల్ఫ్‌కు రూ. 1.74 కోట్లు, టెన్నిస్‌కు రూ. 1.67 కోట్లు, ఈక్వెస్ట్రియన్‌కు రూ. 95.42 కోట్లను కేంద్ర ఖర్చుచేసింది.

## పారిస్ ఒలింపిక్స్‌లో చరిత్ర సృష్టించనున్న తెలుగు తేజం.. తొలి భారత ప్లేయర్‌గా పీవీ సింధు?

పీవీ సింధు. ఈ పేరు, గత దశాబ్దంలో భారతీయ బ్యాడ్మింటన్‌కు అతిపెద్ద గుర్తింపుగా నిలిచింది. సైనా నెహ్వాల్ భారతదేశంలోని బ్యాడ్మింటన్‌కు, ముఖ్యంగా మహిళల సింగిల్స్‌లో తన పేరును శిఖరాలకు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే.దాన్ని సింధు కొత్త ఎత్తులకు తీసుకెళ్లింది. తన పొడవాటి ఎత్తు, ప్రత్యర్థులను చిత్తు చేయడంలో ఎంతో నేర్పరి. సింధు, చాలా సంవత్సరాలుగా ఈ ఈవెంట్‌లో భారతదేశానికి అతిపెద్ద ఆశగా నిలిచింది. ఒలింపిక్స్ లేదా ఆసియా క్రీడలు లేదా ప్రపంచ ఛాంపియన్‌షిప్ అయినా, సింధు భారతదేశానికి బలమైన పోటీదారుగా నిలిచింది. 21 ఏళ్ల వయసులో తొలి ఒలింపిక్స్ ఆడిన సింధు.. హ్యాట్రిక్ పతకాలు సాధించాలనే ఉద్దేశంతో మూడో ఒలింపిక్స్‌లో అడుగుపెట్టనుంది.గత 17-18 సంవత్సరాలుగా భారతదేశంలో కొత్త, ప్రతిభావంతులైన బ్యాడ్మింటన్ క్రీడాకారులను సిద్ధం చేస్తున్న మాజీ వెటరన్ ప్లేయర్ పుల్లెల గోపీచంద్ అనేకమంది శిష్యులలో సింధు ఒకరు. సైనా నెహ్వాల్‌లానే సింధు కూడా హైదరాబాద్‌లోని గోపీచంద్ అకాడమిలో బ్యాడ్మింటన్ నేర్చుకుని ఈ గేమ్‌లో మెరుగైంది. జాతీయ స్థాయిలో వాలీబాల్ ఆడిన తల్లిదండ్రుల ముద్దుల కుమార్తె సింధు మాత్రం బ్యాడ్మింటన్ క్రీడను ఎంచుకుంది. తెల్లవారుజామున 56 కిలోమీటర్ల దూరంలో ఉన్న శిక్షణా శిబిరానికి వెళ్లినా, లేదా టోర్నమెంట్‌లలో పాల్గొనేందుకు కుటుంబం పూర్తి మద్దతు ఇచ్చింది.కేవలం 8 సంవత్సరాల వయస్సులో బ్యాడ్మింటన్ ఆడటం ప్రారంభించిన సింధు, 2012 చైనా మాస్టర్స్‌లో మొదటిసారిగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఆమె లండన్ ఒలింపిక్ స్వర్ణ పతక విజేత లి జియెరుయిని ఓడించి ఆశ్చర్యపరిచింది. 2013లో, సింధు ఇటు దేశం, అటు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. కేవలం 18 సంవత్సరాల వయస్సులో, ఆమె ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో సెమీ-ఫైనల్‌కు చేరుకుంది. కాంస్య పతకాన్ని గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ పతకం సాధించిన రెండవ భారతీయురాలు, మొదటి భారతీయ మహిళగా నిలిచింది. ఆ తర్వాత, ఆమె మళ్లీ 2 రజతం, 1 కాంస్యం గెలుచుకుంది. చివరకు 2019లో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకాన్ని గెలుచుకున్న మొదటి భారతీయురాలుగా నిలిచింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.